## ఘనంగా వనమహోత్సవం



**మన తొలి వెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ :** భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో వనమహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. వనమహోత్సవం సందర్భంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, అవి పెద్ద చెట్లుగా ఎదిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో ఖాళీ ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, పాఠశాలలు, రహదారుల వెంట, చెరువుల పరిసరాల్లో పెద్దఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందిస్తూ, పశువుల నుంచి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలందరూ వనమహోత్సవ కార్యక్రమంలో భాగస్వాములను చేసి, ప్రతి ఇంట్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంతో పాటు గ్రామాల పరిసరాలు ఆహ్లాదకరంగా మారుతాయని పేర్కొన్నారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి వివిధ రకాల మొక్కలను నాటారు. నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను సంబంధిత సిబ్బంది తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి సుధాకర్ రెడ్డి, జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్, తాజ్పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పీఎస్ బోర్డును 'కాంగ్రెస్ పోలీస్ స్టేషన్'గా మార్చుకోండి!

**రేవల్లి ఎస్ఐ పక్షపాత వైఖరిపై మాజీ జడ్పీటీసీ భీమయ్య ఆగ్రహం**



**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** రేవల్లి పోలీస్ స్టేషన్ ప్రజల కోసం కాకుండా అధికార కాంగ్రెస్ పార్టీ కోసం ఊడిగం చేస్తోందని, స్టేషన్ బోర్డును 'కాంగ్రెస్ రేవల్లి పోలీస్ స్టేషన్'గా మార్చుకుంటే బాగుంటుందని మాజీ జడ్పీటీసీ భీమయ్య ఘాటుగా విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. భార్యాభర్తల మధ్య వచ్చిన చిన్నపాటి గొడవలను ప్రెస్ నోట్ ద్వారా బహిర్గతం చేసి ఒక కుటుంబాన్ని పోలీసులు రోడ్డున పడేశారని మండిపడ్డారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడిపై నమోదైన తీవ్రమైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు వివరాలను మీడియాకు వెల్లడించకుండా దాచిపెట్టి, సామాన్యుల కుటుంబ సమస్యలను మాత్రం ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయమై వివరణ కోరేందుకు సీనియర్ జర్నలిస్ట్ ఫోన్ చేస్తే ఎస్ఐ నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. పక్షపాతంతో వ్యవహరిస్తున్న రేవల్లి పోలీసుల తీరుపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం:

**మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి**



**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** అనారోగ్యంతో మృతిచెందిన శనాయిపల్లి గ్రామానికి చెందిన సత్యం కుటుంబాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. వారి నివాసానికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసానిస్తూ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శివరాంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఖాజా, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల బకాయి బీజేపీ లడాయి

**ఎన్. రామచందర్ రావు నిరాహార దీక్షకు ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాల విద్యార్థుల సంఘీభావం**




**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జంగిటి రవీందర్ :** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో చేపట్టిన 48 గంటల నిరాహార దీక్షకు సంఘీభావంగా మంగళవారం భువనగిరి ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాల విద్యార్థులు సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం భువనగిరి పట్టణ అధ్యక్షుడు మామిడోజు పవన్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు చేపట్టిన నిరాహార దీక్షకు భువనగిరి ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాల విద్యార్థుల తరఫున మా సంపూర్ణ సంఘీభావాన్ని తెలియజేస్తున్నామన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజులు చెల్లించలేక విద్యార్థులు తమ చదువులు, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల విషయంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భువనగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణాచారి, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు గాయపాక పృథ్వీ, రమేష్ కోటి, బొల్లారం మధు, కొత్త భరత్, కళాశాల విద్యార్థులు పాల్గొని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు.

## పాలమూరు-రంగారెడ్డి కెనాల్ పరిధిలో ప్రభుత్వ భూమి ఆక్రమణ?

**నష్టపరిహారం తీసుకున్నా.. మళ్లీ కెనాల్ భూమిలోనే దుక్కులు**

**భవిష్యత్ అవసరాలకు భూమి లేకుండా చేస్తున్నారని మాజీ సర్పంచ్ శివరాం రెడ్డి మండిపాటు**

**అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**





**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భాగంగా నాగపూర్, రేవల్లి వైపు వెళ్లే కెనాల్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా భూమి ఆక్రమణకు గురవుతోందని రేవల్లి మాజీ సర్పంచ్, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు శివరాం రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారుల తీరుపై మండిపడ్డారు. ?నాగపూర్ గ్రామానికి చెందిన ఎక్కే జమ్ములు అనే రైతుకు చెందిన పొలం కెనాల్ నిర్మించే క్రమంలో ముంపునకు గురైంది. దీనికి సంబంధించి ప్రభుత్వం సదరు రైతుకు ఇప్పటికే పూర్తి స్థాయిలో పరిహారాన్ని అందజేసింది. అయితే, పరిహారం అందుకున్నప్పటికీ, ఆ రైతు కెనాల్ వెంట ఉన్న భూమిని మరల చదును చేస్తూ, దున్నుతున్నాడని శివరాం రెడ్డి ఆరోపించారు. ?భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంక్షేమ పథకాల భవనాలు లేదా ఇతర ప్రజావసరాలకు సంబంధించిన నిర్మాణాలు చేపట్టాల్సి వస్తే, ఇప్పుడు ఆక్రమణకు గురవుతున్న భూమి తీవ్ర అడ్డంకిగా మారే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరిహారం పొందిన భూమిని కళ్లముందే చదును చేస్తూ ఆక్రమిస్తుంటే, సంబంధిత అధికారులు ఏమీ పట్టనట్లు చూడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కెనాల్ వెంట ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలని, ఆక్రమణలను వెంటనే అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రైతు ఉద్యమాలకు మల్లారెడ్డి చేసిన సేవలు అమూల్యం

**-దడిపల్లి ప్రభాకర్**

**రైతు సంఘం మండల కార్యదర్శి**



**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ ఆగష్టు25-2026** రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి మరణం దేశ రైతాంగానికి తీరని నష్టమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ రైతుసంఘం మోత్కూర్ మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్ అన్నారు. మంగళవారం రోజున పాలడుగు గ్రామంలో మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..సారంపల్లి మల్లారెడ్డి ఉన్నత మైన పోలీస్ పటేల్ కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి అని, ఎమర్జెన్సి కాలం నుండి కమ్యూనిస్టు నాయకునిగా ఎదిగి నీటిపారుదల వ్యవసాయ రంగ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా అధ్యానం చేసి, బడుగు బలహీన వర్గాల కోసం ముఖ్యంగా రైతుల కోసం అనేక పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో రైతాంగ సమస్యలపై రైతులను సమీకరించి రైతుల పక్షాన ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఆయనకు ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వద్దేపల్లి లక్ష్మణ్, దడిపల్లి నవనీత, చింతకింది సోమరాజు, మర్రిపల్లి లక్ష్మమ్మ, వద్దేపల్లి లక్ష్మి, గుండు కవిత, బెల్లి బచ్చమ్మ, చింతకింది లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయి బీజేపీ లడాయి దీక్షకు సంఘీభావ ధర్నా



**మన తొలివెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ :** బీజేపీ అధ్యక్షులు రామచంద్ర రావు తలపెట్టిన ఫీజు బకాయి బీజేపీ లడాయి రెండు రోజుల దీక్షకు సంఘీభావంగా భువనగిరి పట్టణంలో పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో మంగళవారం వినాయక చౌరస్తా వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ వెంటనే ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమంనిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ, జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, సర్వే శ్రీనివాస్ గౌడ్, కోళ్ల బిక్షపతి, మంగు నరసింహారావు, ఎండి మహమూద్, కౌన్సిలర్లు వంగేటి సుచరిత, బండారు సుచరిత, తుమ్మల యాస్మిన్, బెజ్జంకి రామకృష్ణారెడ్డి, కొల్లోజు శ్రవణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, కొలిచేలిమి మల్లికార్జున్, నాగరాజు మామిడోజి పవన్, బాల శంకర్, గాయపాక పృద్వి, పట్నం దిలీప్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకటేష్, కానుకుంట్ల రమేష్, ఎదగాని సంతోష్, కోళ్ల సుధాకర్, జెర్రిపోతుల భరత్, భువనగిరి శ్యామ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై కే.ఎల్.ఆర్ ను కలిసిన షేక్ జహంగీర్



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (25 ఆగస్ట్ 2026)** మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి ని జల్ పల్లి సర్కిల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ మల్లాపూర్ వైఏఆర్ గార్డెన్ లో జరిగిన ఎస్ ఐ ఆర్ కార్యక్రమం లో పాల్గొని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆయన కేఎల్ఆర్ తో విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, జల్పల్లి సర్కిల్ అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సమన్వయంతో ముందుకు సాగాలని కేఎల్ఆర్ సూచించినట్లు షేక్ జహంగీర్ తెలిపారు.

## రేవల్లిలో ఘనంగా వనమహోత్సవం

**పచ్చదనం దిశగా.. రేవల్లిలో 100 మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు**



**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో :** రేవల్లి మండలంలో వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, మండల పరిషత్ కార్యాలయ ఆవరణల్లో విద్యార్థులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దాదాపు 100 మొక్కలు నాటారు.కార్యక్రమంలో ఎంపీడీవో కుమారి కీర్తన, సర్పంచ్ రాజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పర్వతాలు, ఎంఈఓ వరప్రసాద్ రావు, హెచ్ఎంలు ప్రసాద్, సరోజ, ఉపసర్పంచ్ సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, పోలీస్, పంచాయతీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక సమీపంలో ఇంటి నిర్మాణం చేపట్టేటప్పుడు కట్టిన గోడను కూల్చవద్దు



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (25 ఆగస్ట్ 2026)**జల్ పల్లి సర్కిల్ కేంద్రంలోని స్మశాన వాటిక దగ్గర ఇంటి నిర్మాణం చేస్తున్న క్రమంలో అట్టి ఇంటి యజమాని కొంత అదనంగా జరిగి కట్టిన ఆ గోడను కూల్చవద్దని స్మశాన వాటికకు సంబంధించి బాత్రూం నిర్మాణం చేసుకుంటామని ముదిరాజ్ లు, కురుమలు, నాయి బ్రాహ్మణులు, కుమ్మరి కులస్తులు డిప్యూటీ కమిషనర్ వెంకట్రావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా కులస్తులు మాట్లాడుతూ బీసీ స్మశాన వాటిక సమీపంలో ఇంటి నిర్మాణం చేపట్టేటప్పుడు ఇంటి సంబంధించిన వ్యక్తి కొద్దిగా జరిగి గోడను నిర్మించడం జరిగిందన్నారు. అయితే అది అభ్యంతరంగా ఉండడంతో మున్సిపల్ అధికారులు కూల్చడానికి సిద్ధమయ్యారన్నారు. గతంలో 2002 సంవత్సరంలో సర్వే నెంబర్ 4లో అప్పటి సర్పంచ్ కట్టెల రాములు సదరు వ్యక్తికి 300 గజాలను ఇవ్వడం జరిగిందన్నారు. అందులో 150 గజాలలో నిర్మాణం చేసుకోవడం జరిగిందన్నారు. అయితే స్మశాన వాటికకు ఆనుకుని ఉండడంతో కులస్తులందరూ ఆ వ్యక్తితో మాట్లాడి 50 గజాల స్థలాన్ని వదిలి వేయాలని చెప్పడం జరిగింది అన్నారు. అందుకు అతను ఒప్పుకున్నారన్నారు. ఆ 50 గజాల స్థలంలో కట్టిన గోడను కూల్చకూడదని ఆ స్థలంలో స్మశాన వాటికకు సంబంధించి బాత్రూం నిర్మాణం చేసుకుంటామని. ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కులస్తులు జి శ్రీకాంత్, జి. చంద్రకళ, జి. లావణ్య, జి. విఠల్, జి. శ్రీను , బి. జంగయ్య, జంగమ్మ, రాములు, కృష్ణ ,సుధాకర్, మల్లేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటి వాటిని సంరక్షించాలి..

**సర్పంచ్ బెల్లి అశోక్ యాదవ్**




**మన తొలి వెలుగు ఇబ్రహీంపట్నం ప్రతినిధి సిహెచ్ రాజు:** ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సర్పంచ్ బెల్లి అశోక్ యాదవ్ అన్నారు. మంగళవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. ప్రజలందరూ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బట్టు మమత,వార్డ్ మెంబర్ పోలమోని రామలింగం, మారగోని శేఖర్, గేనమోని సురేష్, గిరి ప్రభాకర్ కారోబార్ చెల్లి ప్రవీణ్, కూలీలు పాల్గొన్నారు.

